

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

శనివారం, 21 డిసెంబర్ 2024


## ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తి చేసి 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి

### కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇప్పటికే 37 కోట్ల మంజూరు వారంలో మరో 35 కోట్ల రూపాయలు విడుదల :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మిగతా 2లో..

## గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే సోలార్ పవర్ బ్యాటరీల ఏర్పాటు

- 50 మందికి 50 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ
- నల్లగొండ జిల్లాలోనే పైలెట్ ప్రాజెక్టుగా
- మొదటిసారి ఏర్పాటు
- విజయవంతం అయితే ఇతర జిల్లాలకు
- ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి విషయం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
రాష్ట్రంలోనే మొదటి సారిగా పైలెట్ పద్ధతిన గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సోలార్ బ్యాటరీలతో రినివబుల్ ఎనర్జీ ఉత్పత్తి చేసేందుకు నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐటి పాముల గ్రామానికి చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలతో సోలార్ పవర్ బ్యాటరీలు ఏర్పాటు చేయిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి మిగతా 3లో..




# సంక్రాంతి నుండి రైతు భరోసా

### విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం

అప్పటినుండే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- రెండు లక్షల రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం
- ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాత
- జనవరి 2 నుండి భూభారతి పేరున భూదార్ కార్డులు
- త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థ: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
సంక్రాంతి నుండి సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసాను అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అలాగే సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ఇందిరా స్వసక్తి మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు లక్ష కోట్ల రూపాయలను ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్ లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు ఎల్పిజి కనెక్షన్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, మిగతా 2లో..




## క్రీడలలో గెలుపోటములు సహజం

- ఓటమి విజయానికి నాంది కావాలి
- ఎన్జీ కళాశాల మైదానాన్ని అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతాం
- త్వరలోనే బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా చర్లపల్లి వరకు నీళ్ళు
- ఎంజి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాకులు
- ఐటి టవర్ ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు
- లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్లతో టూరిజం కేంద్రంగా మార్పు
- ఎన్ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి
- నల్గొండ ను బంగారు కొండగా మారుస్తానని ప్రకటన

2 లో




క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తినిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## అందుబాటులో ఉండండి

### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారులు సర్వే బృందాలకు అందుబాటులో ఉండాలి

- ఈనెల 31లోగా సర్వే పూర్తి
- వెనుకబడిన మండలాలలో సర్వేలు వేగవంతం చేయాలి
- కార్యదర్శులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా మిగతా 2లో..



# క్రీడలలో గెలుపోటములు సహజం

**ఓటమి విజయానికి నాంది కావాలి**

**ఎన్జీ కళాశాల మైదానాన్ని అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతాం**

**త్వరలోనే బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా చర్లపల్లి వరకు నీళ్ళు**

**ఎంజి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాకులు**

**ఐటి టవర్ ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు**

**లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్లతో టూరిజం కేంద్రంగా మార్పు**

**ఎన్ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి**

**నల్గొండ ను బంగారు కొండగా మారుస్తానని ప్రకటన**

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తినిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, అందువల్ల ప్రతి ఒక్కరు బాగా కష్టపడి పని చేసి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ జి కళాశాల మైదానాన్ని భవిష్యత్తులో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా అభివృద్ధి లో భాగంగా ఎస్ఎల్ బీసీ కి 4000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి టన్నెల్ తవ్వే మిషన్ బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, రెండు మూడు నెలల్లో




బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా నీళ్ళు నింపి నల్గొండ పట్టణం సమీపంలోని చర్లపల్లి వరకు మీరు ఇస్తామని తెలిపారు.

ఎంజి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాక్ లు నిర్మిస్తున్నామని, ఐటి టవర్ లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్ల రూపాయలతో టూరిజం కేంద్రంగా మార్చేందుకు టెండర్లు పిలవడం జరిగిందని, రాబోయే నాలుగేళ్లలో నల్గొండను బంగారు కొండగా చేస్తానని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ జామ్ ను నియంత్రించేందుకు ఉద్దేశించి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రన్నర్స్ విన్నర్స్ కు ట్రోఫీలను అందజేశారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్థంతి సందర్భంగా ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 200 మంది రక్తాన్ని దానం చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూనే శారీరకంగా దృఢంగా ఉండాలని, ఆరోగ్యంతో పాటు, చదువు పైన దృష్టి సారించాలని క్రీడాకారులతో కోరారు. గెలుపొందిన జట్లకు ఆమె అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర






పవార్ మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో అతి ముఖ్యమని, ఓడినవారు, గెలిచినవారిని స్ఫూర్తిగా తీసుకొని ఆటలాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మిషన్ పరివర్తన తీసుకురావడం జరిగిందని, దీనికి అందరు సహకరించాలని కోరారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండండి

మొదటిపేజీ తరువాయి..

ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారు సర్వే బృందాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ నెల 31 వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖా స్తుల సర్వే నిర్వహించడం కనిపించే విధంగా మరో ఫోటో, ఇంటి లోపల భాగం ఒక ఫోటోను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే వివరాలు నమోదు చేసే ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో అన్ని అంశాలపై అవగాహనతో నింపాలని, తొందరపడి సబ్మిట్ చేయవద్దని,ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే నిర్ధారణ చేసుకున్న తర్వాత అప్లికేషన్లు



జరుగుతుందని, అందువల్ల ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారు సర్వే బృందాలకు అందుబాటులో ఉండి వారి ఫోటోతో సహా ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర వివరాలను సమర్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనపై శుక్రవారం ఆమె జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్వే నిర్వహించే సమయంలో ఎవరైనా దరఖాస్తుదారు ఇతర ప్రాంతానికి వలస వెళ్లినట్లయితే వాట్సాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేసి అందుకు సంబంధించిన రుజువును సర్వే బృందాలు వారి దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. ఈ నెల 31 లోగా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని అందువల్ల దరఖాస్తుదారులు సర్వే బృందాలకు సహకరించి వారి పూర్తి వివరాలు, ఫోటోలు ఇవ్వాలన్నారు. సర్వే చేసే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికార బృందాలు తప్పనిసరిగా దరఖాస్తుదారునీతో ఇంటిముందు నిలబెట్టి ఒక ఫోటో, ఇల్లు రూఫ్ సమర్పించాలని అన్నారు. దేవరకొండ, మిర్యాలగూడ, చండూరు తదితర డివిజన్లో పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలు, గ్రామాల సర్వేను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వేకు వచ్చే విషయాన్ని గ్రామాలలో మరోసారి టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. అన్నీ గ్రామాలు, మున్సిపాలిటీలలో మరోసారి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయ్యేవరకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎలాంటి సెలవులు మంజూరు చేయవద్దని, ముఖ్యంగా అత్యవసరమై అనారోగ్యం పాలైనప్పుడు మాత్రమే ముందస్తు అనుమతితో సెలవు మంజూరు చేయాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు

## ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తి చేసి 50 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ్ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు, నల్గొండ, తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందనున్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి నుండి రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

రెండు లక్షల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించడం జరిగిందని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా కింద సాగులో ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామని, ధరణి అక్రమాలను రూపుమాపి రైతుల కు న్యాయం చేసేందుకు భూమాతను తీసుకువస్తున్నామని, జనవరి 2 నుండి భూభారతి పేరు పై భూదార్ కార్డులు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తున్నదని చెప్పారు. త్వరలోనే గ్రామాలలో విఆర్వో వ్యవస్థను తీసుకురానున్నామని ఆయన వెల్లడించారు. సంక్రాంతి నుండి కొత్త రేషన్ కార్డులు, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయల విలువచేసే సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి నెలకు అదనంగా మూడు నుండి నాలుగు వేల రూపాయల ఆదాయం పొందేలా సోలార్ విద్యుత్ యూనిట్ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి పథకం తెలంగాణలో ఎక్కడా లేదని, తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇలాంటి పథకాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని, దీనివల్ల మహిళలు కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటారని తెలిపారు. ఇటీవల బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, దీనితో నల్గొండ చుట్టుపక్కల సశ్య శ్యామలమవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 22న ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం

### హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ డిసెంబర్ 20(ప్రజా జ్యోతి)

ఇటీవల నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం ఈనెల 22న ఆదివారం నల్లగొండ పట్టణంలోని బండారు గార్డెన్స్ లో నిర్వహించనున్నట్లు నూతన అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్ తక్షణ మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరావాది లక్ష్మీనారాయణ శాసన మండలి సభ్యులు బొగ్గరం దయానంద్ .ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత. పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ .ఆర్య వైశ్యసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ తో .పాటు రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ హష్మి కుమార్తె మృతికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన హైదరాబాద్ లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సియాసత్ పత్రిక చీఫ్ రిపోర్టర్ మహ్మద్ షహబుద్దీన్ హమీద్ హష్మి కుమార్తె అమ్మారా అఫ్జామ్(24) మృతిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటన లో విచారం వ్యక్తం చేశారు. బంగారు భవిష్యత్ ఉన్న అమ్మారా అఫ్జామ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అయన పెర్కొన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## వికలాంగుల హక్కుల రాష్ట్ర మహిళ నాయకురాలు గుడిపల్లి సుమతి జన్మదినోత్సవ వేడుకలు

చండూరు డిసెంబర్ 20( ప్రజా జ్యోతి)

చండూర్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సుమతి తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి జన్మదినోత్సవ వేడుకలను సంఘం చండూరు మండల నాయకులు కస్తాలలో ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దినోత్సవ వేడుకలకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర మహిళా గుడిపల్లి సుమతికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్



మాట్లాడుతూ కస్తాల గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి రాష్ట్రంలో వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరాయంగా ఉద్యమిస్తున్న గుడిపల్లి సుమతి జన్మదినోత్సవ వేడుకలను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ఏ ప్రాంతంలో ఎక్కడ వికలాంగులకు అన్యాయం జరిగిన నేనున్నానంటూ భరోసా ఇస్తూ రాష్ట్రంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్న గుడిపల్లి సుమతి గ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ సంఘంలో మరింత ఉన్నతమైన పదవులు పొందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు ఈ జన్మ దినోత్సవ వేడుకల్లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహా దేవుడు మునుగోడు మండలం ఉపాధ్యక్షులువంటెపాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే సోలార్ పవర్ బ్యాటరీల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, ఐటిపాములకు చెందిన 50 మంది స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఇందిరా మహిళ స్వశక్తి కింద ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువ చేసే సోలార్ బ్యాటరీల ఏర్పాటు కు 50 మందికి, 50 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని, దీనికోసం ప్రత్యేకించి మహిళలు పనిచేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చేసుకుంటూనే నెలకు అదనంగా ఆదాయం పొందవచ్చని అన్నారు. భూమి లేని నిరుపేదలు కుటుంబాలకు తోడుగా ఉండేందుకు నెలకు 3 నుండి 4 వేల రూపాయల ఆదాయం వచ్చే విధంగా స్వబ్యాగ్స్ ల్యాబ్ సహకారంతో సోలార్ బ్యాటరీ ఎనర్జీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్నీ నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా కుటుంబాలకు చేదోడు, వాదోడుగా మహిళలు నిలుస్తారని, అంతేకాక ఆర్థికంగా బలపడతారని తెలిపారు. మహిళలు ఈ సోలార్ బ్యాటరీల ఏర్పాటు వల్ల ఎలాంటి అదనపు పని చేయాల్సిన అవసరం లేదని, వారి పని వారు చూసుకుంటూనే ఈ బ్యాటరీ ద్వారా ఆదాయం పొంద పొందవచ్చు అని తెలిపారు. స్వభాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాళీ బ్యాటరీలను ఇంటిదగ్గర ఉంచి వెళ్ళడం జరుగుతుందని, బ్యాటరీ ఛార్జింగ్ తో నిండిన తర్వాత వారే వచ్చి తీసుకువెళ్తారని, ఒక యూనిట్ పవర్ ను 16 రూపాయలకు స్వ బ్యాగ్స్ ల్యాబ్ కంపనినే తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. పైలెట్ పద్ధతిన ప్రారంభిస్తున్న ఈ ప్రాజక్టు విజయవంతం అయితే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మహిళలు ముందుకు వచ్చి ఇలాంటివి ఏర్పాటు చేసుకుని అదనపు ఆదాయం పొందడం ద్వారా కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలబడవచ్చని అన్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభిస్తే భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణలో ఏ జిల్లాలో జరగని విధంగా ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో చేపట్టడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఐటిపాములలో 50 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ ఎనర్జీ బ్యాటరీలను ఏర్పాటు చేసుకునేందుకు 50 లక్షల రూపాయల చెక్కులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బ్యాటరీలను మహిళలు జాగ్రత్తగా చూసుకుంటే సరిపోతుందని, ఒక బ్యాటరీ కి 2000 లైఫ్ సైకిల్స్ ఉంటాయని, ఒకసారి బ్యాటరీ నిండితే 2000 సార్లు చార్జింగ్ చేసుకోవచ్చని, అందుకు సరిపడా పరికరాలను స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సరఫరా చేస్తారని తెలిపారు. బ్యాటరీ చార్జ్ అయిన తర్వాత కంపెనీ ప్రతినిధులు తీసుకువెళ్లి మళ్లి చార్జింగ్ స్టేషన్ నుండి ఇంటి దగ్గరకు




వచ్చి ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా నెలకు 3 నుండి 4000 రూపాయలు ఆదాయాన్ని మహిళలు పొందవచ్చు అని, ఈ ప్రాజెక్టును సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులో సహకరించేందుకుగాను జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ను, వ్యవసాయ శాఖ జేడిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

స్వబ్యాగ్స్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సుధాకర్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు నూతన విషయాలలో గ్రామీణ ప్రాంత రైతులు, మహిళలకు కొత్త విషయాలలో సేవలందించే విషయంపై 2021 లో స్వ బ్యాగ్స్ ల్యాబ్ స్టార్ట్ అప్ కంపెనీని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో మహిళలకు సాధికారత కల్పించే విధంగా సోలార్ బ్యాటరీ రినివబుల్ ఎనర్జీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సత్య సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కుల సత్యనారాయణ మాట్లాడుతూ సోలార్ ఎనర్జీకి చాలా భవిష్యత్తు ఉందని, 2016లో సోలార్ ఎనర్జీ పై అంతా అవగాహన ఉండేది కాదని, ఇప్పుడు ప్రతి జిల్లాలో 50 వరకు సోలార్ ఎనర్జీ యూనిట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డిఓ అశోక్ రెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం

నల్గొండ గడియారం సెంటర్లో రోడ్డు ప్రమాదం
ద్విచక్ర వాహనం పై దూసుకెళ్లిన లారీ
అక్కడికక్కడే మృతి చెందిన యువకుడు, మహిళకు గాయాలు
పోలీసుల అదుపులో లారీ డ్రైవర్



నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:



డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ నిండు ప్రాణం బలైంది. మరో మహిళకు గాయాలయ్యాయి. నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్ లో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. టూ టౌన్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నకిరేకల్ మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన చిట్టిమల్ల గణేష్(18) పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చిలువేరు పద్మ అనే తన అమ్మమ్మ ఇంట్లో ఉంటూ నీలగిరి డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన అమ్మమ్మ పద్మ తో కలిసి శుక్రవారం ద్విచక్ర వాహనంపై ప్రకాశం బజార్ వైపుకు వస్తూ స్వెటర్లను కొనుగోలు చేయడానికి పెద్ద గడియారం చౌరస్తాలో వాహనాన్ని ఫుట్ పాత్ సమీపంలో నిలిపారు. అదే సమయంలో ఓ లారి డ్రైవర్ అజాగ్రతగా హైదరాబాద్ రోడ్డు ఎన్జీ కాలేజీ నుండి బస్టాండ్ వైపు పోతు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనం వెనకాల కూర్చున్న పద్మ ఎడమవైపుకు పడిపోగా, వాహనాన్ని నడుపుతున్న గణేష్ కుడి వైపుకు పడడంతో లారీ ముందలి టైరు అతని తలపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే గణేష్ మృతి చెందాడు. ఎడమ వైపుకు పడిపోయిన పద్మకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై మృతుని తండ్రి రామలింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

## -రెండు గ్రామాల్లో విషాదచాయలు

నిడమనూరు, డిసెంబర్20(ప్రజాజ్యోతి): గుర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన త్రిపురారం మండలంలోని నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలం ముప్పారం గ్రామానికి చెందిన మర్రి దుర్గయ్య (55) వ్యవసాయం చేసుకుంటు జీవిస్తున్నాడు. త్రిపురారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో దెగ్గరి బంధువుల్లోని



వ్యక్తి చనిపోవడంతో కార్యానికి వచ్చి తిరిగి స్వగ్రామానికి తన సొంత బైక్ పై వెళ్లుతుండగా నీలాయిగూడెం గ్రామ శివారులో గర్తుతెలియని వాహనం ఢీకొట్టొంది. దీంతో తలకు బలమైన గాయం కావడంతో మర్రి దుర్గయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం వద్దకు పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మర్రి దుర్గయ్య మరణించిన విషయం తెలియడంతో నిడమానూరు మండలంలోని ముప్పారం ,త్రిపురారం మండలంలోని నీలాయిగూడెం రెండు గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి .మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

## దామరచర్ల లో ఈనెల 22న జిల్లా సీనియర్ ఖో ఖో జట్ల ఎంపిక



దామరచర్ల, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ): దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 22న జిల్లా సీనియర్ ఖో -ఖో జట్ల ఎంపిక జరగనున్నట్లు ఉమ్మడి జిల్లా ఖో -ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి శుక్రవారం తెలిపారు. ఈ పోటీలో పాల్గొనదలచిన ఆసక్తి గల క్రీడాకారులు తమ ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలతో ఎలక్షన్ కు హాజరుకావాలని కోరారు. ధ్రువపత్రములు లేని వారిని ఎంపిక పోటీల్లో పాల్గొనటానికి అనర్హులని తెలిపారు. ఈ ఎంపికలో ఎంపికైన క్రీడాకారులు జనవరి 8,9,10, 11తేదీలలో వరంగల్ జిల్లా గీసుకొండ లో జరిగే 57వ సీనియర్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు దామరచర్ల ఖో ఖో అకాడమీ కోచ్ డి. స్వాతి 9912754498 , నూకల నాగేశ్వరరావు 6300085314 లను సంప్రదించాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టి ఎన్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని ఆలగడప లో గురువారం రాత్రి తురక నాగరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీయోను ప్రార్థన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి సామెల్, మరియమ్మ, విజయరాణి, సైదమ్మ, డాక్టర్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ఆసుపత్రి బ్లాక్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలి

## నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలి
## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:



నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చేపట్టనున్న కొత్త ఆసుపత్రి బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధానాస్పత్రిని సందర్శించి నూతన బ్లాక్ ల నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు.

కాగా ఇటీవలే ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనంలోకి మారగా, గతంలో నిర్వహించిన ఓపి బ్లాక్ ను పూర్తిగా తీసివేసి ఈ రెండింటి స్థానంలో నూతన ఆసుపత్రి భవనం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్ల రూపాయలను ఇదివరకు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తక్షణమే మెడికల్ కళాశాల సామాగ్రిని అంతటిని నూతన భవనానికి తరలించడం, మెడికల్ కళాశాల స్థానంలో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు గోడను నిర్మించి పేషంట్లకు ఇబ్బంది కలగకుండా పనులు ప్రారంభించాలని ఆమె చెప్పారు. అలాగే నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.నూతన పనులు త్వరగా ప్రారంభించినట్లయితే నూతన ఆసుపత్రి భవనం సైతం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, టిఎస్ ఎంఐడిసి ఈఈ జైపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదు..వేగవంతం చేయాలి...!

## - ప్రజారోగ్య శాఖ ఎస్ ఇ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ) :మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న భూగర్భ మరుగు నీటిపారుదల ప్రాజెక్టు, మిషన్ భగీరథ పైపులు లింకేజీ పనులను వేగవంతం చేయాలని ప్రజారోగ్య శాఖ ఎస్ ఇ కందుకూరు వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. పట్టణంలోని పదో వార్డు పరిధిలోని నందిపాడు,రవీంద్ర నగర్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కోదాడ - జడ్చర్ల ప్రధాన రహదారిపై తారు రోడ్డు వేసి మాన్ హోల్స్ ను మూసివేసినందున వాటిని వెలికి తీసి మూతలు ఏర్పాటు చేయాలన్నారు. అద్దంకి బైపాస్ కూడలి వద్ద హనుమాన్ పేటలో భూగర్భ మురుగు నీటి పైపులను అనుసంధానం చేయాలన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న నూతన ఉపరితల నీటి ట్యాంకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. భూగర్భ నీటి పైపులు పూడిపోయిన చోట శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రజా ఆరోగ్య శాఖ ఇ ఇ సత్యనారాయణ,డి ఇ లు వెంకన్న, మనోహర, ఏ ఇ సాయి తేజ తదితరులు ఉన్నారు.



# రోడ్డంతా నీళ్ళే.. మాకేదీ దారి

## - కబ్జాల పాలైన పంట కాలువ.... రోడ్లపై పారుతున్న నీరు
## - కబ్జాలు తొలగించాలంటూ కాలనీవాసుల ఆందోళన

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ): కబ్జాల పాలైన పంట కాలువను తిరిగి పునరుద్ధరించి... తమకు దారి ఏర్పాటు



చేయాలంటూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వివేకానంద నగర్ కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి దాదాపు 15 సంవత్సరాలు అవుతుందని గతంలో కాలనీకి 40 ఫీట్ల రోడ్డు ఉండగా, ఆరడుగుల విస్తీర్ణంలో పంట కాలువ ఉండేదని తెలిపారు. కానీ గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికార పార్టీ నాయకుల అండదండతో పంటకాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడంతో పంట కాలువ రెండు ఫీట్లకి కుంచించుకుపోయిందని ఆరోపించారు. దీంతో నీటి విడుదల జరిగిన ప్రతిసారి



పంట కాలువ నీరంతా రోడ్డుపైకి చేరి రహదారి మొత్తం వాగును తలపిస్తుందని, కాలనీకి వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ దుస్థితిని గుర్తించి పంట కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగించి , కాలువను యథాస్థితిలో పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి





## కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దాం: బోల్లు ప్రసాద్

**కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** కోదాడ ప్రాంత సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దామని జిల్లా రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ కోదాడ ప్రాంత సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు సత్యనారాయణ అన్నారు కమతం రాఘవయ్య 34 వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక తమ్మర బండ పాలెం లో ఉన్న రాఘవయ్య స్తూపానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ముందుగా సిపిఐ జెండాను పోతురాజు సత్యనారాయణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కమతం రాఘవయ్య కోదాడ ప్రాంతంలో , తమ్మరబండ పాలెం లో కమ్యూనిస్టు పార్టీబలోపేతానికి ఎనలేని కృషి చేశారని ఆయన కోదాడ ప్రాంతంలో ఎంతో మంది నాయకులను కార్యకర్తలను సిపిఐ సైనికులుగా తయారు చేశారని కొనియాడారు ఆయన పార్టీకి చేసిన కృషి మరువలేనిది అని తెలిపారు నేటి యువత రాఘవయ్యగారి ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు అని తెలిపారు తమ్మర సిపిఐ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పోతురాజు సత్యనారాయణ ,బొల్లు ప్రసాదు, కొండ కోటేశ్వరరావు నిడిగొండ రామకృష్ణ ,కమతం పుల్లయ్య, పసుపులేటి గోవిందరావు, కమతం సైదయ్య ,మల్లారెడ్డిగూడెం బాబు మాతంగి ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

**భువనగిరి,డిసెంబర్ 20(ప్రజాజ్యోతి)** పార్లమెంట్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా వైఖరికి నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు మాట్లాడుతూ.దళిత,గిరిజన, అణగారిన వర్గాలు, వివక్షకు గురౌతున్న ప్రజలందరికీ న్యాయం జరగాలని,సామాజిక రాజకీయ ఆర్థిక సంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల వ్యంగ్యంగ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడటం మంచిది కాదని అన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటనే స్పందించి కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షా ను వెంటనే తొలగించాలని,అమిత్ షా దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని, దేశంలో కోట్లాది మంది ప్రజలు అంబేద్కర్ ని దైవంగా భావిస్తారని తమ బతుకులు మార్చినమహనీయుడని,రాజ్యాంగం ద్వారా సర్వ హక్కులు కల్పించి సమానత్వం కోసం కృషి చేసిన అంబేద్కర్ ని దైవంగా భావిస్తారని అలాంటి మహనీయుని పట్ల అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, పట్టణ నాయకులు సుశాంత్, ప్రశాంత్,భూషణ్, సాయి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులందరికీ న్యాయం చేయండి!

* ఇళ్ల స్థలాల కేటాయింపుల అవకతవకలపై విచారణ జరపండంటూ...
* సబ్ కలెక్టర్ కు వినతి చేసిన జర్నలిస్టులు



**మిర్యాలగూడ, డిసెంబర్ 20,(ప్రజాజ్యోతి):** రేయింబవళ్లు వార్త సేకరణలో పనిచేస్తూ... ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేయాలని, స్వార్థంతో కొందరికే లబ్ధి చేకూరేలా కొందరు చేస్తున్న వ్యవహారంపై, గతంలో ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో జరిగిన అవకతవకలపై పూర్తి విచారణ చేపట్టాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు జర్నలిస్టులు కొందరు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సబ్ కలెక్టర్ తో మాట్లాడుతూ ప్రభుత్వం నుం డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు జరుపుతారు అంటూ గతంలో ఫీల్డ్ లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరినీ కూడేసిన కొందరు ఆ తర్వాత తమకు నచ్చిన వారిని లిస్టు గా తయారుచేసి కేవలం వారు మాత్రమే అర్హులన్నట్లుగా ఇటు అధికారులను,అటు ఎమ్మెల్యేను మభ్యపెడుతూ నిజమైన అర్హులకు అన్యాయం జరిగేలా ప్రవర్తిస్తున్నారని దీనిపై పూర్తి విచారణ జరిపి అందరికీ న్యాయం చేయాలని కోరారు. గతంలో ఒక పర్యాయం జర్నలిస్టు కోటాలో లబ్ధి పొందిన వారే తిరిగి మరోసారి లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో లబ్ధి పొందిన వారిలో సైతం భార్యలు ఉద్యోగులుగా ఉన్నవారు, రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టు పేరిట బిపిఎల్ కోటాలో ఇండ్ల స్థలాలు పొంది ఉన్నారని ఈ విషయం సమాచార హక్కు చట్టం ద్వారా తాము సేకరించిన లిస్టును సబ్ కలెక్టర్ కు అందజేశారు. గతంలో జరిగిన అవకతవక లపై కూడా విచారణ జరపాలని కోరారు. తిరిగి మరోసారి ఉద్యోగస్తుల కుటుంబీకులు, బిపిఎల్ పరిధిలోకి రానివారు జర్నలిస్టుల పేరిట ప్రభుత్వ ఇళ్ల స్థలాలను తీసుకునేందుకు సమాయత్తమవుతున్నారని ఈ విషయంపై విచారణ జరపాలని కోరారు. ఇదే విషయం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని, న్యాయం జరగకపోతే లోకాయుక్తను ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగా లక్ష్మణ్ యాదవ్,అలుగుబెల్లి వెంకట్, కే. రాంప్రసాద్, కడమంచి నరసింహ, దైద రవి,వరకాల సురేష్,భరత్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఏపీజీవీబీ

**డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారనుందని నార్కెట్పల్లి శాఖ మేనేజర్ యు. రవికాంత్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేస్తూ ప్రతి రాష్ట్రానికి ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకుందన్నారు. ఈ మార్పులో భాగంగా తెలంగాణలో 493 బ్రాంచులు, 9 రీజినల్ ఆఫీసులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నాయని వెల్లడించారు. మార్పును పురస్కరించుకొని ఈనెల 28 నుంచి 31 తేదీల్లో బ్యాంకు సేవలు నిలిచిపోతాయని తెలిపారు.ఈ విషయాన్ని ఖాతాదారులు గమనించి బ్యాంకు అధికారుల కు సహకరించాలని కోరారు. నెట్ బ్యాంకింగ్.ఫోన్ పే. గూగుల్ పే . మొబైల్ బ్యాంకింగ్ ఏటీఎం లాంటి సేవలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఖాతాదారులు ఈనెల 27 లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకోవాలని అన్నారు. జనవరి ఒకటి నుండి మెరుగైన సేవలు ఖాతాదారులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్ కుమార్, అకౌంటెంట్ షౌకత్, క్యాషియర్ నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



**తుంగతుర్తి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** భారతరత్న, దళిత బహుజన ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై నిండు పార్లమెంట్ హాలులో బిజెపి సీనియర్ నాయకులు,కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనిష్ట వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, వెంటనే దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి అని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల నాయకులు మంగళపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం తుంగతుర్తిమండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మనుధర్మ శాస్త్రంను బీజేపీ పాటిస్తుందని మండిపడ్డారు. కుల, మత, ధనిక అంతరాలను సూచించే మనుధర్మ శాస్త్రాన్ని బీజేపీ అనుసరిస్తుందని వెల్లడిం చారు. అంబేద్కర్ పేరు తలచడాన్ని అమిత్ షా తప్పుపట్టడం అంటే.. అంబే ద్కర్‌ను అవమానించడమేనని ఆరోపించారు. దేశ ప్రజలకు అమిత్ షా క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాలకు దేవుడు అంబేద్కర్ అని చెప్పుకొచ్చారు.అంబేద్కర్ పేరు లేకుండా చేసే కుట్ర చేస్తుందని, భవిష్యత్‌లో ఒకే ఎన్నిక, ఒకే పార్టీ, ఒకే వ్యక్తి అనే కుట్రకు బీజేపీ తెరలేపిందని ఆరో పించారు.

## స్వచ్ఛ భారత్, హరితహారంపై అవగాహన

* మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినిలు



**గరిడేపల్లి,డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** స్వచ్ఛ భారత్,హరితహారం పై మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినిలు అవగాహన కల్పించారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బి.ఎస్.సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థినీలు పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, మరియు సిబ్బందితో కలసి స్వచ్ఛ భారత్ మరియు హరితహారం పై చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహించారు.పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకు ప్లకార్డులు, పోస్టర్లు,బొమ్మల ప్రదర్శనలు చేశారు.ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు మరియు మురికిని దూరం చేయడం వంటి చర్యలు చేపట్టారు.చెట్ల పెంపకం,పర్యావరణ సంరక్షణ పై ప్రజల్లో అవగాహన పెంచి పాఠశాల పరిసరాల్లో కొత్త మొక్కలు నాటడం జరిగింది. హరితహారం ద్వారా పర్యావరణానికి సహకరించే దిశగా తమ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం పాఠశాల కమ్యూనిటీ మరియు విద్యార్థులపై మంచి ప్రభావం చూపడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు సూచికగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో జి.అనిత,డి. అన్మిషా, సిహెచ్.వర్షిత రెడ్డి, ఈ.అశ్విని,ఎస్.దీక్షిత,జి. దివ్య,జి.లావణ్య,డి.నేహ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ సూపర్వైజర్ మాకొద్దు...!

* సీడీపీఓకు వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్లు



**తుంగతుర్తి, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి):** తుంగతుర్తి మండల కేంద్రంలోని సీడీపీఓ కార్యాలయంలో మండల అంగన్వాడీ టీచర్ల సంఘం ఆధ్వర్యంలో సూప ర్వైజర్ మాకొద్దంటూ శుక్రవారం సీడీపీఓ శ్రీజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు స్వరూప, మంగమ్మ మాట్లాడుతూ... తమ విధులకు ఆటంకం కలిగిస్తూ తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తుందని, అంగన్వాడి టీచర్లకు జీతాల్లో కోతలు విధించడం చాలా బాధాకరమన్నారు. సూపర్వైజర్ ను ఈ మండలం నుంచి తొలగించి వేరే మండలంలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, వాణి, పూలమ్మ, ఉమా, సరిత, చంద్రకళ, భారతి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

* జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్
* ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
* అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్ఠమైన చర్యలు*
* ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి
* జిల్లా ప్రజలకు క్రిస్మస్,సంక్రాంతి శుభాకాంక్షలు జిల్లా ఎస్పి




**నల్లగొండ డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని,దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు.ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,దేవరకొండ డిఎస్పీ గిరిబాబు,సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.



## అంజలి స్కూల్‌లో నషా ముక్త భారత్ ప్రోగ్రాం నిర్వహణ

**నేరేడుచర్ల డిశెంబర్ 20(ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అంజలి స్కూల్ మరియు పినాకిల్ స్కూల్ లలో నషా ముక్త భారత్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అంజలి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అలక సైదిరెడ్డి , పినాకిల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. కె. మధార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాల వలన కలిగే లాభనష్టాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్స్ ఆవరణంలో మత్తు పదార్థాలపై అవగాహనకు సంబంధించిన పోస్టర్లను అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఇంజమూరు ఉపేంద్ర, ఇంజమూరి జయమ్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మలు దహనం



**మునగాల డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** మునగాల మండలం నేలమరి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మోడీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నెలమరి గ్రామానికి చెందిన పెద్దలు, యువత పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వెటర్లు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

**భువనగిరి,డిసెంబర్20(ప్రజాజ్యోతి)** తెలంగాణ రోడ్డు మరియు భవనాల, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తనయుడు కోమటిరెడ్డి ప్రతిక్ రెడ్డి,13 వ వర్ధంతి సందర్భంగా కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ప్రధానఅనుచరుడు ఇలియాస్ మహ్మద్ ఆధ్వర్యంలో, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రతిక్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ గురుకుల,పాఠశాల కళాశాలలోని 400మంది విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్.స్వెటర్లు, పాఠశాలకు కుర్చీలను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించివిద్యార్థులతో కలిసి ఆయనభోజనం చేశారు. ప్రతీక్రెడ్డి స్మారకార్థం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, ఎంతో మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు,ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలవడం చాలా గొప్ప విషయమన్నారు. అలాగే తమ పాఠశాలలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం,చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ శ్రీకాంత్ తో పాటు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా,డిసి,ఎం,ఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్ టిపిసిసి డెలిగేటెడ్ మెంబర్, తంగల్లపల్లి రవికుమార్,బర్రె జాంగిర్ సతీమణి, పోతంశెట్టి మంజుల,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలి

* బీఆర్ఎస్ నాయకులు తడకమల్ల రవికుమార్



**తుంగతుర్తి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి రాజ్యసభలో అవమానకరంగా అవ హేళన మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ... బే షరతుగా అంబేద్కర్‌పై చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలతో రాజ్యాంగంపై అంబేద్కర్‌పై బిజెపి విధానం ఏంటో అర్థమవుతుందని తెలిపారు. మతోన్మాద దళితుల వ్యతిరేక పార్టీ బిజెపి కాదని నిరూపించుకోవాలంటే ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించి రాజ్యాంగ రూపకర్తను కించపరిచి మాట్లాడిన అమిత్ షాను పార్టీ నుండి తొలగించి, కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరాఫ్ చేయాలి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

## ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తుంగతుర్తి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను తాత్కాలికంగా అధ్యాపకులుగా పనిచేయుటకు అర్హులైన ఇంగ్లీష్ మీడియం లో బోధించగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ అరుణ శ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్-1, ఇంగ్లీష్ పీజీటీ-1, మాథ్స్ టీజీటీ-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు .అర్హత కలిగిన మహిళ అభ్యర్థులుదరఖాస్తు తో విద్యార్హతల జిరాక్స్ ప్రతులను జతచేసి పాఠశాల/కళాశాలలో సమర్పించాలని సూచించారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సూర్యాపేట టౌన్,డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):**స్త్రీల క్రిస్మస్ ఆరాధన సేంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు.స్థానిక సంఘ కాపరి రెవ.డాక్టర్ ఎం ప్రభుదాస్ క్యాండిల్ లైట్,కేక్ కటింగ్ చేశారు.స్త్రీల సమాజం అంతటికి క్రిస్మస్ శుభములు తెలియజేశారు.ముఖ్య వాక్య సందేశకులు రెవ.వి.సుసన్ దేవదాస్ డి బి డబ్ల్యూ ఏ మిషన్ కోఆర్డినేటర్ వాక్య సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సంఘ అధ్యక్షులు జాన్ సుమిత్ర,సంఘ కమిటీ,స్త్రీల స్త్రీల సమాజం అధ్యక్షురాలు గొల్లూరి కవిత రవి ,కమిటీ సభ్యులు,క్రైస్తవ స్త్రీల సంభాషణ ఏ విధంగా ఉండాలి పరిశుద్ధాత్మ నింపుకున్న స్త్రీలు ఏ విధంగా ఉండాలి అనే స్కిట్ లో వేసిన పాత్రలు మరియా పాత్ర గా వేల్పుల విశ్వశాంతి ప్రవీణ్ కుమార్,ఎలిజబెత్ పాత్ర గా,మెరుగు విజయ రోచిష్మ,దూత పాత్ర గా మొండికత్తి సుధా వెంకన్న,యోసేపు పాత్ర గా దైద రమణ రవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మధు

### కందుల మధును అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ఆలేరు, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కు బయలుదేరిన సిపిఐ విద్యార్థి విభాగం ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుల మధును శుక్రవారం పోలీసులు ముందస్తుగా అదుపులో తీసుకున్నారు. నూతన విద్యావిధానం రద్దుకై ఆసంలో తీర్మానం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలలో జరుగుతున్న పొడుపాయిజన్ ఘటనలు నివారించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదుకు బయలుదేరుతున్న కందుల మధును పోలీసులు ముందస్తు చర్యగా అదుపులోకి తీసుకున్నారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ కార్యక్రమం కట్టడి చేయడంలో భాగంగా తమను నిర్బంతం చేయడం తగదని మధు అన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- కబ్జాల పాలైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర చర్యలు
- తహసిల్దార్ హరిబాబు, సిఐ నాగార్జున



**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడినా, అధికారుల విధులకు ఆటంకం కలిగించినా కఠిన చర్యలు చేపడతామని మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు,టూ టౌన్ సీఐ పి.నాగార్జున లు హెచ్చరించారు. పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేసిన వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే మిర్యాలగూడ పట్టణంలోని సర్వే నెంబర్ 626, తాళ్లగడ్డలోని సర్వే నెంబర్లు 60, 61 లలో దాదాపు 12 ఎకరాలు కబ్జాలపాలైనట్లు గుర్తించామని తెలిపారు. ఇటీవల తాళ్లగడ్డలో 60 61 సర్వే నెంబర్లలో గుర్తించిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయగా, కొందరు ఆ బోర్డులను తొలగించారని వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తెలంగాణ భూ అక్రమణ చట్టం 1905 సెక్షన్ 7( ఏ ) ప్రకారం ప్రభుత్వ భూముల ఆక్రమించిన వారికి ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే అందులో ఉన్న కట్టడాలను కూల్చివేసే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అమలు చేసే క్రమంలో కబ్జాదారులు గాని, వారి మద్దతుదారులు గాని దౌర్జన్యానికి దిగిన, విధులకు ఆటంకం కలిగించినా వివిధ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. ముందుగా పట్టణంలో గుర్తించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, అనంతరం మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాలలో కబ్జాల పాలైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

## కుట్ర పూరితంగా కేటీఆర్ మీద అక్రమ కేసులు బనాయిస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండమే



**నేరేడుచర్ల డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండల కేంద్రం నందు బి.ఆర్ యస్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నువ్వు కేటీఆర్ ను ఒక నెలకు ఒక సంవత్సరానికో జైల్లో పెట్టగలవు కానీ రైతుల పక్షాన, ఐటీ, యువత పక్షాన, అభివృద్ధి తరఫున ఆయనను నిలబడకుండా ఆపలేవు నీకు ఆ దేవుడు కొంచెం బుద్ధి నివ్వాలని ప్రార్థిస్తున్నాము కేసీఆర్ పాలనలో పోలీస్ వ్యవస్థ అసెంబ్లీ సమావేశాలు పథకాలు అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది కానీ సంవత్సరం రేవంత్ పాలనలో రాష్ట్రం ఎలా ఉండకూడదో ఉదాహరణగా నిలిచింది బూతుల నుండి అసెంబ్లీ లో చెప్పు విసిరేవరకు రేవంత్ పాలన దౌర్భాగ్యం అట్లుంది ఎట్లుండే ఎట్లయింది అని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమం లో ముఖ్య నాయకులు ఇనుపాల పిచ్చిరెడ్డి, బి.ఆర్ యస్ వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇంజమూరి రాజేష్, హుస్సేన్ బాయ్, పొలాగని భరత్ గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టు ఏఎన్ఎం లకు రాత పరీక్ష లేకుండా రెగ్యులరైషన్ చేయాలి




**తుంగతుర్తి, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు తుంగతుర్తి మండలానికి చెందిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు 48 గంటల పాటు జిల్లా వైద్య శాఖ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించామని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పారని అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం తాము 18 సంవత్సరాల పైగా విధులు నిర్వర్తిస్తూ చేస్తున్న కృషిని గుర్తించి వ్రాత పరీక్ష లేకుండా తమను రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ నిరసన కార్యక్రమాన్ని 48 గంటల పాటు నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం కు అందజేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఏఎన్ఎం లు స్వప్న,భారతి, కమల, రజిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కొందరికి కాదు..అందరికి చెయ్యాలి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని చెప్పి కొద్ది మందికి మాఫీ చేశారని అందరికి రుణమాఫీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చెసి అధికారంలోకి వచ్చిందని వాగ్దానాలు అన్నిటిని గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెబుతూ రుణమాఫీకి బడ్జెట్లు విడుదల చేస్తామని చెప్పారు. అది మాటలు వరకే పరిమితం అయిందని నేటికీ రుణమాఫీ జరగలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా చేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి



**మఠంపల్లి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు దేశ ప్రజల మనోభావాలు తీవ్రంగా కలిసి వేశాయని అందుకు అమీత్ షా ను మంత్రి పదవి నుండి తక్షణం బర్తరఫ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం కెపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.పార్లమెంట్లో అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ అని తలిచే కంటే దేవుళ్ళని తలిస్తే స్వర్గానికి పోతారంటూ వ్యాఖ్యానించడం అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని తలచే కంటే తలిచే కంటే దేవుళ్లను కలిస్తే స్వర్గానికి పోతారని వ్యాఖ్యానించడం అంబేద్కర్ ను అభిమానించే కోట్లాది మంది దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజల మనోభావాల ను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యాలు వ్యక్తిగతం కాదని బిజెపి ఆర్ఎస్ఎస్ యొక్క మూల సిద్ధాంతంలో భాగమేనని అన్నారు.గతంలో కూడా అనేక సార్లు కేంద్ర మంత్రులు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగత్ సైతం రిజర్వేషన్లు సమీక్షించాలని భారత రాజ్యాంగాన్ని మార్చడానికి అధికారంలోకి వచ్చామని అంబేద్కర్ ఒక్కరే రాజ్యాంగాన్ని రాయలేదంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్లాది మంది దళితులు గిరిజనులు బలహీన వర్గాల ప్రజలను వేల సంవత్సరాలుగా బానిసలుగా మార్చిన అగ్రకుల మనుస్మృతిని తీసుకురావాలని ఉద్దేశంతోనే పదేపదే రాజ్యాంగంపై అంబేద్కర్ పై బిజెపి ఆర్ఎస్ఎస్ వీహెచ్పీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించకపోగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థించే విధంగా మాట్లాడడం బాధాకరమని అన్నారు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసేదాకా దళిత గిరిజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య పాండు నాయక్,రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు ఎస్.జగన్ మోహన్ రెడ్డి,సిఐటియు మండల నాయకులు పొడిచేటి రాము కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐమండల నాయకులు ఎం.రాజు, డి.రాము సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, డి.చారి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి భర్త రఫ్ చేయాలి



టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావూరి విజయ్ భాస్కర్ మాదిగ

**మఠంపల్లి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి** తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు శుక్రవారం మఠంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు కాటీపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి దక్షిణ తెలంగాణ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటీ లక్ష్మణ్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వెంటనే ఆయన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దళితుల ఆరాధ్యదైవమైన అంబేద్కర్ గురించి గతంలో ఎవరు విమర్శించినా గానీ వారికి తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మేడి పాపన్న నాయకత్వంలో అమిషాపై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు అమలు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.30 సంవత్సరాల దండోరా ఉద్యమంలో భాగంగా ఈ జిల్లా మంత్రి అయిన ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని తొందరగా వర్గీకరణ చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు మిద్దె వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి,హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య,మండల ప్రధాన కార్యదర్శి ఆరాల అంజి,ఆరాల వీరస్వామి,ఆరాల నాగరాజు,ఆరాల సైదులు, పల్లెపంగు రాదా కృష్ణ,కొమ్ము కోటి,ఆరాల అశోక్,కూరాకుల సైదులు, తుపాకుల శ్రీను,జిల్లా సతీష్,కేతేపల్లి జోష్,దైద బాలస్వామి,ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి



# కబ్జాల పాలవుతున్న కస్తూర్బా పాఠశాల స్థలం పరిశీలించిన సబ్ కలెక్టర్

* చర్యలు చేపట్టాలంటూ అధికారులకు ఆదేశం



**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):** కాళీ జాగా కనిపిస్తే చాలు... కబ్జా చేసేద్దాం అన్నట్లుగా ఉంది మిర్యాలగూడ డివిజన్లో కొందరి వ్యవహార శైలి... విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా పాఠశాలకు కేటాయించిన స్థలం ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించగా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అక్రమణలకు చెక్ పెట్టారు. మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామం శివారులోని సర్వే నెంబర్ 833లో గతంలో అవంతిపురంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం యొక్క నిర్మాణానికి గాను 2 ఎకరాలు భూమి కేటాయించారు. అట్టి భూమిలో ఒక ఎకరంలో స్కూల్ భవనం నిర్మాణం జరిగింది. మిగిలిన ఒక ఎకరాన్ని కళాశాల నిర్మాణం కోసం ఖాళీగా ఉంచారు. ఖాళీగా ఉన్న అట్టి భూమిపై కన్నేసిన కొందరు ఇటీవల కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో శుక్రవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ హరిబాబు లు అట్టి భూమిని పరిశీలించారు. సర్వేయర్ ని పిలిపించి భూమికి హద్దులు ఏర్పాటు చేశారు. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమి అన్యాక్రాంతం కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బి.సత్యనారాయణ, సిబ్బంది వున్నారు.

# ఎమ్మెల్యే కుంభంను సన్మానించిన పాండురంగ స్వామి భజన మండలి

స్వర్ణోత్సవలకై ఆహ్వానం



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో పోచంపల్లి పట్టణానికి చెందిన పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభంను ఘనంగా సన్మానించి జనవరి నెల 4,5,6వ తేదీలలో నిర్వహించనున్న స్వర్ణోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనియం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కండేశ్వర స్వామి దేవాలయ మాజీ ప్రధాన కార్యదర్శి భోగ స్వామి,భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, మాజీ అధ్యక్షులు గుండు వెంకటేశం, ఉపాధ్యక్షులు భారత వెంకటేశం, కోశాధికారి కొంగరి పండరీనాథ్, సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాథ్, మాజీ కార్యదర్శి దేవరకొండ అశోక్,రుద్ర భాస్కర్, ఎలగందుల రవీందర్,పొట్టబత్తిని లక్ష్మయ్య, సీత పాండు,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పురం సంతోష్ కుమార్కు ఘన సన్మానం

**నార్కట్ పల్లి డిసెంబర్ 20( ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా నార్కట్పల్లి పట్టణం లోని ఓ కార్యాలయంలో శుక్రవారం రోజున పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు పురం సంతోష్ కుమార్ను నార్కట్పల్లి మండలం, చిట్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కొల్లుజు శ్రీకాంత్ చారి, చిర్ర బోయిన మల్లేష్ యాదవ్, బండారు చంద్రశేఖర్, అంజి పాల్గొన్నారు.



# నేటి సాంకేతికత రేపటికి సాంకేతికతకు పునాది

* ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది
* జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు
* బాల వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతకు ప్రతీకలు
* ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలి
* కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ సహకారంతో వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం
* భళా... బాలల సైన్స్ ప్రయోగాలు
* జిల్లా విద్యాశాఖ చరిత్రలో కోదాడ విద్యా బాల వైజ్ఞానిక ప్రదర్శన మైలు రాయి.డీఈఓ అశోక్




**కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** బాల వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్లో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న 52వ జిల్లా స్థాయి విద్య బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థుల సంక్షేమ ప్రభుత్వంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న స్థానం మరి ఎవరికి ఉండదు అన్నారు ఉపాధ్యాయుని రాష్ట్రపతి చేసిన ఘనత భారతదేశం ది అన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విద్యార్థులు అని రంగాల్లో రాణిస్తారు అన్నారు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు మాట్లాడుతూ కోదాడలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే పద్మావతి కి కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజులపాటు జిల్లా నలుమూలల నుండి అన్ని పాఠశాలల నుండి సుమారు 350 కి పైగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులచే ప్రదర్శించబడ్డాయన్నారు కోదాడలో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సూర్యాపేట విద్యాశాఖ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలో భాగస్వాములై జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల సాగర్ ఎడమ కాలవల మాజీ చైర్మన్ రెడ్డి లు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారని కొనియాడారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కోదాడలో నిర్వహించి విజయవంతం చేయడం కోదాడ ఎంతో గర్వకారణం అన్నారు విద్యాసంబంధ కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అందరి సహకారంతో విజయవంతం చేశామన్నారు. గత రెండు రోజులుగా కమిటీ కన్వీనర్లు కో కన్వీనర్లు అంకితభావంతో పనిచేసి ప్రదర్శనను విజయవంతం చేసి కోదాడకు జిల్లాలో గుర్తింపు తెచ్చారన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు అనుమతులు ఇప్పించి అన్ని విధాలుగా సహకరించిన ఎమ్మెల్యే పద్మావతికి స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పూర్తి పారదర్శకంగా ప్రదర్శనలను ప్రాస స్థాయికి రాష్ట్రస్థాయికి జూనియర్ కళాశాలల అధ్యాపకులను న్యాయ నిర్ణయితలుగా ఏర్పాటు చేసి ఎంపిక చేశామన్నారు జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు వచ్చి ప్రదర్శనలను తిలకించాలని ప్రదర్శన విజయవంతమైందని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. అనంతరం అతిథుల సమక్షంలో విజేతలకు అన్ని విభాగాల్లో బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు,జిల్లాలోని పలు మండలాల ఎంఈఓ లు సెక్టోరియల్ అధికారులు కమిటీల కన్వీనర్లు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



* నాలుగు లక్షల ఆస్తి నష్టం
* కట్టు బట్టలతో మిగిలిన కుటుంబం

**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి )** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఓ కుటుంబాన్ని కట్టుబట్టలతో రోడ్డును పడేసింది.. ప్రమాదంలో ఇల్లు మొత్తం పూర్తిగా దగ్ధం కాగా.. సుమారు నాలుగు లక్షల అస్తి నష్టం సంభవించినట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ లో నివాసం ఉండే దాసరి సతీష్ పెయింటింగ్ కార్మికుడిగా పనిచేస్తారు.శుక్రవారం సతీష్ పనికి వెళ్లగా, భార్య స్వప్న పిల్లలను బడికి పంపి ఇంటి బయట పనులు చేసుకుంటుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఒక్కసారిగా మంటలు చెలరేగి చూస్తుండగానే ఇల్లంతా వ్యాపించడంతో కళ్ళముందే ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. సమభవన సంఘం లీడర్ గా ఉన్న స్వప్న కొద్ది రోజుల క్రితమే బ్యాంకు లోన్ తీసుకొని సుమారు లక్షపైగా నగదు ఇంట్లో పెట్టింది ఆ డబ్బులు కూడా దగ్ధం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గమనించిన చుట్టుపక్కల యువకులు మోటార్లతో మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైపోయింది. సతీష్ మాలధారణ చేసి మరుసటి రోజు ఇరుముడి కార్యక్రమం ఏర్పాటులో ఉండగా అగ్నిప్రమాదం జరిగి కట్టుబట్టలతో రోడ్డుమీద మిగిలామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణలు ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సహాయం వెంటనే అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఆ కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలి

- ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపు సర్వేను పూర్తి చేయాలి
- చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ



**చౌటుప్పల్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పక్కాగా చేపట్టాలని చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం పంతంగి, దేవలమ్మ నాగారం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును ఆయన పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు.. ఇందిరమ్మ ఇండ్ల సర్వే తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారని ఆరా తీశారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు ప్రకారం సర్వేరు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చింతల శ్రీకాంత్, పాల్వాయి సతీష్, దేవలమ్మ నాగారం సీతారామాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్తా, కారోబార్ రామేష్, కుంటి పారిజాత, ఇందు గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో దూదిమెట్ల



**నార్కట్ పల్లి డిసెంబర్ 20( ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన లింగాల నాగరాజు కుమార్తె మరియు నూతనకు మారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన సైదులు యాదవ్, మందసుధాకర్, ముంతా పాపయ్య, ఆమనగంటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

* పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

**నార్కట్ పల్లిడిసెంబర్20(ప్రజాజ్యోతి):**పార్ల మెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పలు బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద నిరసన అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమిత్ షా ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగం మీద ప్రమాణం చేసినటువంటి వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరైనది కాదు ఆర్ఎస్ఎస్,బిజెపి రాజ్యాంగం పైన కుట్ర చేస్తున్నది రాజ్యాంగాన్ని రద్దుచేసి వందల సంవత్సరాల నాటి మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ తీసుకు రావాలని చూస్తున్నారు. ఇలాంటి వాక్యాలు చేస్తే దేశ దళిత బహుజన ప్రజలు చూస్తూ ఊరుకోరు కాబట్టి తక్షణమే అమిత్ షాను పార్లమెంటు సభ్యత్వం రద్దుచేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేడి వాసు, కాంగ్రెస్ నాయకులు ఇల్లెందుల లింగస్వామి, మేడి నవీన్, దండు శంకర్, రేగటి సతీష్, ఇంద్రకంటి లింగస్వామి, కత్తుల స్వామి,దండు భరత్, శంకర్, సిరిపంగి భూపాల్, లోకేష్, తీగల బాలస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన పై ర్యాలీ

**మఠంపల్లి డిసెంబర్ 20 ప్రజా జ్యోతి** సమాజంలో డ్రగ్స్ పట్ల అవగాహన కలిగించడం కోసం మఠంపల్లి నవంబర్ మండల ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాఠశాలకు చెందిన (ఎన్ఎస్ఎస్) నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని నేషనల్ సర్వీస్ స్కీమ్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ బి.వీరబాబు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్,పాఠశాల ప్రిన్సిపాల్ వీరబాబు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒ క్కరూ డ్రగ్స్ పట్ల అవగాహనని కలిగి ఉండాలని సమాజం నుండి డ్రగ్స్ ని పూర్తిగా నిర్మూలించే వరకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ఉండాలని పేర్కొంటూ విద్యార్థులు ఇటువంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండి చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి వలన వ్యక్తులు,కుటుంబం, సమాజం ఎదుర్కొనేటువంటి క్లిష్ట పరిస్థితులను విద్యార్థులకు కులం కుశంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కల్వర్టును ఢీకొట్టిన... ప్రైవేట్ బస్

- 10 మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం




**మిర్యాలగూడ,డిసెంబర్ 20,(ప్రజాజ్యోతి):** నిద్రమత్తు... అతివేగం...నిర్లక్ష్యం...వెరసి ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కెనాల్ కల్వర్టును ఢీకొట్టగా పలువురు గాయపడ్డారు.వారిలో ఇరువురి పరిస్థితి విషమంగా మారింది. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని నార్కెట్ పల్లి అద్దంకి హైవేపై నందిపాడు జంక్షన్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు, టూ టౌన్ సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని ప్రకాశం జిల్లా కందుకూరు నుంచి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ 33 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు బయలుదేరింది. ఈ క్రమంలో మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు సమీపంలోకి చేరుకోగానే... డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా రోడ్డు పక్కకు వేగంగా దూసుకెళ్లి కల్వర్టు ను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పదిమంది గాయాలపాలు కాగా వారిలో హైదరాబాద్ కు చెందిన కిలారి మాధవరావు, 8 ఏళ్ల షాహిదా తీవ్రంగా గాయపడగా వీరిని హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలపాలైన మరో 8 మందిని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగార్జున తెలిపారు.

## కేంద్ర హోం మంత్రిని అవమానించిన వారిపై కేసు నమోదు చేయాలి




* బిజెపి
* ఎస్సై కి ఫిర్యాదు పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**ఆలేరు, డిసెంబర్20 (ప్రజాజ్యోతి):** కేంద్ర హోంమంత్రి అమిత్ షా చిత్ర పటాన్ని కాలితో తన్నుతూ యాదాద్రి భువనగిరి పట్టణంలో శుక్రవారం అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులపై వెంటనే కేసు నమోదు చేయాలని బిజెపి మండల ,పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ లు డిమాండ్ చేస్తూ, ఆలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై రజనీకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ పదవిలో ఉన్న కేంద్ర హోం శాఖ మంత్రి చిత్రపటాన్ని కాలితో తన్నడమే కాకుండా ఆయన పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుండగులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలన లో దేశాభివృద్ధిని చూసి ఓర్వలేకనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తుందని, వారిపై ప్రభుత్వము, పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, జిల్లా అధికార ప్రతినిధి దశరథ, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్ ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, ఐడియా శ్రీనివాస్, నాయకులు వడ్డేపల్లి కిషన్, వెంకటేష్, రాజు, మురళి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్, డిసెంబర్ 20( ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. దాతల సహకారంతో ప్రతిరోజు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు కోదాడ వాస్తవ్యులు ఎలకుర్తి లచ్చిరెడ్డి ధర్మపత్ని రాములమ్మ వీరు కుమారుడు మోహన్ రెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలను కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య సన్మానించారు.కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత కలిగినది. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గత రెండు రోజుల క్రితం శివాలయం గర్భగుడిలో నాగుపాము ప్రత్యక్షమైంది. ఆలయ అర్చకులు దివాకర్ స్వామి నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా సమయంలో నాగుపాము అదురు బెదురు లేకుండా పడగయిప్పి భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు ,అయ్యప్ప స్వాములు ,దాతలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



- పశుగ్రామీణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్. రాజశేఖర్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబరు 20 (ప్రజాజ్యోతి)** మండలంలోని కనుముక్కుల, దంతూరు, వంకమామిడి గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో 303 పశువులకు గర్భకోశ చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు, పంపిణీ చేయడం జరిగినది. అలాగే ఉత్తమ దూడల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండి జిల్లా పశుగ్రామీణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్. రాజశేఖర్ డాక్టర్. అశోక్ డాక్టర్. శ్రీనివాస్ డాక్టర్. వెంకటేష్ డాక్టర్. రామచంద్రారెడ్డి డాక్టర్. పృధ్వి రమేష్, జమీల్, మహేష్, లింగస్వామి, రాజు, బాలనర్సింహ, పాల్గొన్నారు.

## సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి

-సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి



**హుజూర్ నగర్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరిగిపోతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అడ్డరోడ్ సెంటర్ లో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీఐ చరమందరాజుకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగ్నల్ లైట్స్ లేకపోవడంతో నిత్యం వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని పట్టణం ప్రధాన రహదారులపై నిలిపేవాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. స్పందించిన సీఐ సిగ్నల్ లైట్లు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, రూరల్ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, తుమ్మ కొమ్మయోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య గౌడ్, పాశం వెంకట నారాయణ, జక్కుల వెంకటేశ్వర్లు, శీలం వెంకన్న, కిషోర్ కుమార్, దుగ్గి వేణు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి బియ్యం అందజేత

* రత్నమ్మ కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న పిఎసిఎస్ వైస్ చైర్మన్ చంద్రకళ

**ఆలేరు, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఆలేరు మున్సిపల్ పరిధిలోని జంగాల కాలానికి చెందిన వాన రాశి రత్నమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ వైస్ చైర్ పర్సన్ చింతకింది చంద్రకళ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం రత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమె వారికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ చింతకింది మురాహరి ఉన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులకు అండగా..

**✼ 25వేలు అందజేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**
**✼ బియ్యం అందజేసిన తహసిల్దార్, ఆర్థిక సహాయం అందజేసిన కెవిపిఎస్ నాయకులు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):** మానవత్వం వెల్లువిరిసింది... అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. మిర్యాలగూడలోని గాంధీ నగర్ లో శుక్రవారం జరిగిన కి ప్రమాదంలో సర్వం కోల్పోయిన దాసరి సతీష్ కుటుంబం పరిస్థితి తెలుసుకున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ స్పందించి తన సొంత డబ్బులు 25 వేల నగదు అందజేశారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. తహసిల్దార్ హరిబాబు స్పందించి బాధిత కుటుంబానికి బియ్యం బస్తాలు అందజేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రెక్క మల్లయ్య 2000 నగదు అందజేయగా, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరశురాములు దుప్పట్లు అందజేశారు. సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు దాసరి సతీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. మానవత్వంతో స్పందించి తమకు సహాయం చేసిన వారికి సతీష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.




## కోదాడ మాతా నగర్‌లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**కోదాడ టౌన్ ,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని మాతా నగర్ లో శుక్రవారం ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సుందర్ రావు కుమారుడు మాడుగుల రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట తెదేపా నాయకులు శ్రీరామ్ చిన్నబాబు, జయరాములు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు చూపిన బోధనలు క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమ, సదా అనుసరణీయమని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ సుందర్ రావు,స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్, మామిడి రామారావు,గంధం పాండు,రాహుల్ గుండు, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

**✼ నల్గొండ లో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహా సభల గోడ పత్రిక ఆవిష్కరణ**
**✼ డిసెంబర్ 28,29,30 తేదీ ల్లో యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలు**
**✼ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య, ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్**




**కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** నల్లగొండ లో డిసెంబర్ 28,29,30 తేదీ ల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యా పేట జిల్లా అధ్యక్షులు సోమయ్య,ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ లుఅన్నారు. శుక్ర వారం కోదాడ లో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహా సభల గోడ పత్రిక ను ఆవిష్కరించి వారు మాట్లాడారు. రాష్ట్ర మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహా సభల్లో విద్యారంగ సమస్యలపై చర్చలు నిర్వహించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షు లు పి శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరావు, పాండు రంగా చారి, కొప్పుల జ్యోతి డిస్టిక్ ఆడిట్ కమిటీ సభ్యుడు టీఏ జనార్ధన్ సీనియర్ నాయకులు ఆర్ ధన మూర్తి కేపీ మంగా , డివిజన్ లోని అన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు.



## కులమతాలకు అతీతంగా సెమి క్రిస్మస్

**ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్**

**కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** కోదాడ పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని బాలురు ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాము కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు ఈసందర్భంగా మాట్లాడుతూ..అన్ని మతాల సారం ఒకటేనని.. మత విద్వేషాలు విడనాడి తోటి వారితో సోదర భావంతో మెలుగుతూ.. క్రీస్తు మార్గంలో పయనించాలి... తోటి వారికి తోడ్పాటు అందించడమే క్రీస్తు బోధనల సారాంశం అన్నారు. క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శనీయమని చెప్పారు.క్రైస్తవం అనేది ఒక మతం కాదు.. అదొక జీవన విధానం.. క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిరుపేదలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తామన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ పాస్టర్ రేవా యన్.పాల్, ముస్లిం మతపెద్ద హామీద్ మౌలానా, జర్నలిస్టులు గాంధీ, పూర్ణ, వెంకటనారాయణ, లక్ష్మణ్, నాగరాజు, మైముద్, నజీర్,నరేష్, వీరబాబు, రామకృష్ణ, రహీం, శ్రీహరి, పవన్, భాస్కర్, సైదులు, నాగేంద్ర బాబు రామకృష్ణ నాయకులు పందితిరపయ్య శ్రీకాంత్, రహీం, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సభ బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**నాంపల్లి, డిసెంబర్,20(ప్రజా జ్యోతి):** ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు జాతర జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బస్సు జాతర పోస్టర్ ని ఆశ వర్కర్లతో కలిసి ఆయన్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ. 18వేలు నిర్ణయించాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రను ఆశ వర్కర్లందరూ పాల్గొని వారి సమస్యల పరిష్కారం కోసం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ఏదుల్ల కవిత,సునీత, కోరే లలిత, యాదమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా సంస్థాన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

✼ ప్రమాణ స్వీకారం చేస్తున్న ట్రస్టు సభ్యులు



**ఆలేరు, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని శిరిడి సాయిబాబా నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షునిగా సుధాకర్, ఉపాధ్యక్షులుగా పూసలోజు సుదర్శన్, పడిగెల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్ (ఉప్పల్), జాయింట్ సెక్రెటరీ సముద్రాల శ్రీనివాస్ (ఐడియా), మొగిలిపాక రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎలగందుల శ్రీనివాస్, మురారి శెట్టి రాజేశ్వర్, కోశాధికారిగా గంధి అంజయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా అయిత వెంకటేష్, సీతా నరేందర్, కందుల నర్సింగరావు, ముస్కే శ్రీనివాస్ రెడ్డి, మురారిశెట్టి వెంకటేష్, తోకల నరేందర్, ఆలేటి రామచందర్, సలహాదారులుగా జనగాం ఉపేందర్ రెడ్డి, కటకం హనుమంతరావు, పళ్ళ వెంకట్ రెడ్డి, పాసి కంటి వజ్రయ్య, ప్రొద్దుటూరు శంకరయ్య, బోట్ల పరమేశ్వర్, సముద్రాల సత్యం, అభివృద్ధి కమిటీ సభ్యులుగా పి నరేందర్ రెడ్డి, జి నవీన్ కుమా ర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ గా జి రాజిరెడ్డి, అకౌంట్స్ మడిపల్లి సత్యం, ప్రత్యేక ఆహ్వానితులుగా జి భాగ్యలక్ష్మి, లింగాల శ్రీకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

## అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు డి.ఎస్.పి ఆధ్వర్యంలో నిరసన

**✼ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం**

**నాంపల్లి, డిసెంబర్,20(ప్రజా జ్యోతి):** కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో వున్న ప్రజలు అందరూ దేవుణ్ణి మొక్కితే స్వర్గానికి వెళ్తారో లేదో తెలియాదు కానీ, భారత రాజ్యాంగం గురించి తెలుసుకొని స్మరించుకుంటే భారత రాజ్యాంగం 100% దేశంలో అమలు అయితే భూమి మీదనే భూతల స్వర్గాన్ని చూడొచ్చన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి అనంతరం పాలతో అభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్, మండల నాయకులు నరేందర్, ప్రశాంత్,శివన్,యాదగిరి,అంజి,రఘు,మహేష్,సంజీవ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వన్డేల్లో పాకిస్థాన్ చరిత్ర..

**వరుసగా మూడు వన్డేల సిరీస్‌ను గెలుచుకున్న తొలి జట్టుగా రికార్డ్**

అంతర్జాతీయ వన్డేల్లో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ చరిత్ర సృష్టించింది. 21వ శతాబ్దంలో సౌతాఫ్రికా గడ్డపై వరుసగా మూడు వన్డేల సిరీస్‌ను గెలుచుకున్న తొలి జట్టుగా రికార్డ్ సాధించింది. సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో 81 పరుగుల తేడాతో విజయం సాధించిన పాకిస్థాన్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. సఫారీ గడ్డపై పాకిస్థాన్‌కు ఇది వరుసగా మూడో వన్డే సిరీస్ విజయం. ఆ జట్టు 2013, 2021లో సిరీస్‌లను కైవసం చేసుకుంది. 7 పర్యటనలో పాకిస్థాన్ మూడు సార్లు వన్డే సిరీస్ గెలిచింది. పాకిస్థాన్ తర్వాత ఆస్ట్రేలియా 10 పర్యటనల్లో మూడు సార్లు సౌతాఫ్రికా గడ్డపై వన్డే



సిరీస్ కైవసం చేసుకుంది. వచ్చే ఏడాది సొంతగడ్డపై జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఈ సిరీస్ విజయం పాకిస్థాన్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేయనుంది. హైబ్రిడ్ మోడల్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. భారత మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. చివరిసారిగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2017లో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఫైనల్లో భారత్‌ను ఆ జట్టు ఓడించింది. ఈ సిరీస్ విజయంపై పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ సంతోషం వ్యక్తం చేశాడు. 'జట్టులోని ప్రతీ ఒక్కరు రాణించారు. శుభారంభం దక్కకున్నా మాకు మంచి భాగస్వామ్యం కూడా లభించింది. నేను, బాబర్ ఆజామ్ నెమ్మదిగా ఆడి ఇన్నింగ్స్‌కు గట్టి పునాది వేసాం. 300 పరుగులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కానీ కమ్రాన్ గులామ్ సూపర్ బ్యాటింగ్‌తో 320 పరుగులు చేశాం. ఓ కెప్టెన్‌గా అతనిపై నాకు నమ్మకం ఉంది. కానీ ఈ రోజు అతను స్థాయికి తగ్గట్లు రాణించలేదు(నవ్వుతూ). బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు.'అని విజయానంతరం రిజ్వాన్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 329 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ రిజ్వాన్(82 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 80), బాబర్ ఆజామ్(95 బంతుల్లో 7 ఫోర్లతో 73), కమ్రాన్ గులామ్(32 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. సౌతాఫ్రికా బౌలర్లలో క్వేనా మఫకా(4/72) నాలుగు వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్(3/71) మూడు వికెట్లు పడగొట్టాడు. ఫర్చున్, పెహ్లుక్వాయోకు చెరో వికెట్ దక్కింది. అనంతరం సౌతాఫ్రికా 43.1 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. హెన్రీచ్ క్లాసెన్(74 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97) తృటిలో శతకం చేజార్చుకున్నాడు. అతనికి తోడు మరే బ్యాటర్ రాణించలేదు.పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(4/47) నాలుగు వికెట్లు తీయగా.. నసీమ్ షా(3/37) మూడు వికెట్లు పడగొట్టాడు. అబ్రార్ అహ్మద్(2/48)కు రెండు వికెట్లు దక్కగా.. సల్మాన్ అఘూకు ఓ వికెట్ దక్కింది. తొలి వన్డేలోనూ పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దాంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంది. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.

## రెండు ప్రపంచరికార్డులతో సత్తా చాటిన స్మృతి మంధాన

భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన రికార్డులు బద్దలు కొట్టడం తన అలవాటుగా మార్చుకుంది. గతవారమే ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన ప్లేయర్ గా నిలిచిన స్మృతి మంధాన.. తాజాగా గురువారం వెస్టిండీస్ తో జరిగిన చివరిదైన మూడో టీ20లో పలు ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్ లో 27 బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన స్మృతి.. మహిళా క్రికెట్లో అత్యధిక 50ం స్కోర్లు చేసిన క్రికెటర్ గా ప్రపంచ రికార్డు బద్దలు కొట్టింది. గతంలో ఈ రికార్డు న్యూజిలాండ్ కు చెందిన సుజీ బేట్స్ పేరిట ఉండేది. అలాగే ఈ మ్యాచ్ లో 77 పరుగులు చేసిన స్మృతి.. ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక టీ20 పరుగులు సాధించిన క్రికెటర్ గా రికార్డులకెక్కింది. తాజా ఇన్నింగ్స తో ఈ ఏడాది 21 ఇన్నింగ్స్ లో 763 పరుగులు సాధించింది. గతంలో ఈ రికార్డు చమరి ఆటపట్లు (21 ఇన్నింగ్స్-720 పరుగులు) పేరిట ఉండేది. తాజా ఘనతలతో ఈ ఏడాది టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు గట్టి పోటీగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్ లో స్టాండిన్ కెప్టెన్ గా ఆడిన స్మృతి.. జట్టును విజయతీరాలకు చేర్చింది.

## సీఎం రేవంత్ మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే కుంభం చిత్రపటానికి క్షిరాభిషేకం

### కాంగ్రెస్ రైతుల ప్రభుత్వం
### - కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బునదిగాని కాలువలకు తెలంగాణ ప్రభుత్వం 266.65 కోట్లు ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువకు 210 కోట్లు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతుల ప్రభుత్వంమని కొనియాడారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గంను ఏడాది కాలంలోనే అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎంతో కృషి చేశారని అన్నారు. మరికొద్ది రోజుల్లో నియోజకవర్గంకు భారీగా నిధులు వస్తున్నాయని అందుకు ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధు-సూధన్ రెడ్డి కళ్లెం రాఘవరెడ్డి కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి కొట్టం కరుణాకర్ రెడ్డి కాసుల అంజయ్య తోట శ్రీనివాస్



మెరుగు శశికళ ఇట్టామోని మహేష్ యాదవ్ కొండమడుగు రాజు ఎల్లస్వామి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యువజన నాయకులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

## వి బి కే గరిడేపల్లి శ్రీనివాస్ రావు ను విధుల నుంచి తొలగించాలి

### రాత్రి సమయంలో మీటింగ్ లు ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు..
### లోన్ కావాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే...లేకుంటే ఫైల్ ముందుకు కదలదు
### మహిళ వి బి కే ను నియమించాలి...లేకుంటే కలెక్టరేట్ ముందు ధర్నా కు సైతం వెనకడాం..

అనంతగిరి డిసెంబర్20( ప్రజా జ్యోతి)
వి.బి. కె.గా చలామణి అవుతు సంఘం బంధం సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండల కేంద్రం సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం అనంతగిరి కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... అనంతగిరి గ్రామంలో గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ గా పనిచేస్తున్న గరిడేపల్లి నీరజ మొదట వి బి కే గా పనిచేశారు. రెండు ఉద్యోగాలు ఉండడంతో ఆమె ఎవరికీ తెలియకుండా తీర్మానం చేసి తన భర్త శ్రీనివాస్ ను వి బి కే గా చలామణి చేస్తున్నది. దీంతో వి బి కే గా గరిడేపల్లి శ్రీనివాస్ చాలమణి అవుతున్నారు. ఇష్టానుసారంగా రాత్రి సమయంలో మీటింగ్ లు ఏర్పాటు



చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమభావన సంఘంలో ఒక మహిళ చనిపోతే ఇన్సూరెన్స్ క్లెయిమ్ అడిగితే 6 నెలల నుండి తన చుట్టూ తిప్పించుకుంటున్నారని, సంబంధిత అధికారులకు చెప్పిన ఫలితం లేదని పేర్కొన్నారు. నెల వారి జీతం సైతం అతనే తీర్మానం చేసుకొని ఇస్తానుసారంగా డ్రా చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి మహిళలను ఇబ్బందులకు వ్యక్తి నీ తొలగించి మహిళ ను వి బి కే గా నియమించాలని డిమాండ్ చేశారు.

**పైసల్ ఇస్తేనే ఫైల్ ముందుకు లేకుంటే తిప్పలు తప్పవు...**

అనంతగిరి గ్రామంలోని సమభవన సంఘం -1 లో అనంతగిరి గ్రామానికి చెందిన గరిడేపల్లి.శ్రీనివాస్ రావు వి బి కే గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అతనికి నెల వారీగా జీతాన్ని సైతం చెల్లిస్తుంది. కానీ సంఘ సభ్యులు లోన్ తీసుకునే క్రమంలో ఒక్కో సంఘం నుంచి 2 నుంచి 3 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఒకవేళ సంఘం సభ్యులు డబ్బులు ఇవ్వకపోతే ఫైల్ ముందుకు కదలనివ్వకుండ సంఘం లోని మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. స్త్రీ నిధి పొదుపు తీసుకునే సమయంలోనూ ఒక్కొక్క సభ్యురాలు నుంచి కనీసం 3 నుంచి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. పైసా లేనిదే ఫైల్ ముందుకు కదలనివ్వకుండ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉదయం వేళలో సొంత పనులు...రాత్రి సమయంలో మీటింగ్ లు...**

అనంతగిరి గ్రామంలోని సమభవన సంఘం - 1 వి బి కే గా విధులు నిర్వహిస్తున్న గరిడేపల్లి.శ్రీనివాస రావు సంఘ బంధం నెలవారీ మీటింగ్ లను సైతం సరైన సమయంలో ఏర్పాటు చేయకుండా రాత్రి సమయంలో మీటింగ్ ను ఏర్పాటు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని సంఘ బంధం మహిళలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో మీటింగ్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని అడిగితే మహిళలు అని చూడకుండా దుర్భాషలడులుతున్నారు అని అన్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా అధికారానికి సైతం పిర్యాదు చేశామని తెలిపారు.